




# కరపత్రం

SINCE 2014

మంగళవారం మార్చి 11 2025 | సంపుటి :0 | సంచిక : 148 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


# పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే..

## ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు: సీఎం రేవంత్‌రెడ్డి

### రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి

- రాష్ట్ర ప్రాజెక్టులకు తక్కువ కేటాయింపులు ఉన్నాయని, కేంద్రం నుంచి హామీ ఇచ్చిన నిధులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.
- అవసరమైతే ఢిల్లీలో ధర్నా చేయడానికి కూడా సిద్ధమని చెప్పారు.
- మెట్రో కోసం కిషన్ రెడ్డిని నిధులు అడుగుతున్నామనీ, భూసేకరణ విషయంలో కేంద్ర మంత్రి ఈటల రాజేందర్ అడ్డుపడుతున్నారని ఆరోపించారు.
- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరించకుండా అడ్డుకుంటోందని విమర్శించారు.
- కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తయ్యుంటే ఏపీతో నీటి సమస్యే వచ్చేది కాదని అన్నారు.



ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

"మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం.

భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించేందుకు సీఎం స్థాయి సరిపోదా?పీసీసీ అధ్యక్షుడిగా కేసీఆర్‌ను గద్దెదింపి అధికారంలోకి వచ్చాం. భారాస హయాంలో పదేళ్లలో ప్రాజెక్టులు కట్టిఉంటే.. ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు. మందకృష్ణ మాదిగ అంటే నాకు గౌరవం ఉంది. పోటీ పరీక్షల ఫలితాలకు.. రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదు. మందకృష్ణ భాజపా నేతలా మాట్లాడితే ఎలా? గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గకరణ అంశం వర్తించదు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కేటీఆర్, కిషన్‌రెడ్డి కలిసి తిరుగుతున్నారని నేను చెబుతున్నా" అని సీఎం పేర్కొన్నారు.

## తెలంగాణ గ్రూప్ -1 ఫలితాలు విడుదల..

## ప్రొవిజనల్ మార్కుల కోసం క్లిక్ చేయండి



### టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు విడుదలయ్యాయి.

తెలంగాణలో 563 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షలో అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలను టీజీపీఎస్సీ సోమవారం మధ్యాహ్నం వెల్లడించింది. గతేడాదిలో జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21,093 మంది హాజరైన విషయం తెలిసిందే. టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థులు తమ టీజీపీఎస్సీ ఐడీ, మెయిన్స్ హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి పేపర్ల వారీగా మార్కులను పొందొచ్చు.

2లో

## గతంలో ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి..



మంద కృష్ణ మాదిగ డిమాండ్ ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకూ ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని అన్నారు.

మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే పంటలు ఎండిపోతున్నాయి:

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రతి చుక్క ఒడిసిపట్టారని, ఇపుడు రేవంత్‌రెడ్డి ప్రతి చుక్కను విడిచిపెడుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.



2లో

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్..

## హాజరైన సీఎం రేవంత్




2లో

## విమానం గగనతలంలో ఉండగా బాంబు బెదిరింపులు




2లో

## ప్రణయ్ హత్య కేసు నిందితులు వీళ్లే..

## ఉరి శిక్ష





దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసులో ఏ1గా ఉన్న అమృత తండ్రి మారుతీరావు చనిపోవటంతో.. ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు ఉరి శిక్ష విధించింది కోర్టు. మొత్తం ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించిన కోర్టు.. సుభాష్ శర్మకు మరణ శిక్షతో విధించగా.. మిగతా ఆరుగురికి జీవిత ఖైదు విధించింది కోర్టు. మొత్తం 78 మంది సాక్షులను విచారించిన

2లో

# దిగంబర కవిత్వంపై గిన్స్‌బర్గ్ ప్రభావం

1960 నుంచి 1975 మధ్య కాలంలో ప్రపంచ సాహిత్యంలో దాదాపు పది తిరుగుబాటు ఉద్యమాలు సంభవించటానికి కారణం నాటి సామాజిక...1960 నుంచి 1975 మధ్య కాలంలో ప్రపంచ సాహిత్యంలో దాదాపు పది తిరుగుబాటు ఉద్యమాలు సంభవించటానికి కారణం నాటి సామాజిక పరిస్థితులే. 'బీట్ జనరేషన్', 'గ్రే జనరేషన్', 'యాంగ్రీ యంగ్‌మెన్ మూమెంట్', 'ఫ్లూండెడ్ యూత్', 'ప్రోవో మూమెంట్', 'హంగ్రీ జనరేషన్', 'ప్రొటెస్ట్ లిటరేచర్', 'దిగంబర కవిత్వం', 'బండయా కవిత్వం'... ఈ ఉద్యమాల్లోంచి ఉబికివచ్చిన కవిత్వమంతా ఒక బలమైన తాత్విక భూమికతో, విశ్వమానవ శ్రేయస్సు కోసం ఆవేదనతో రాసిన కవిత్వం.సంక్లిష్టమైన ఇరవయ్యవ శతాబ్దపు ఆధునిక మనిషి ఆధ్యాత్మిక, మానసిక అణచివేతలను కవిత్వంలో వ్యక్తం చేసిన అత్యంత ఆధునిక అర్బన్ పొయెట్ అలెన్ గిన్స్‌బర్గ్. అమెరికాలో 1950ల బీట్ జనరేషన్‌లో అతను ఒక సాహిత్య సంచలనం. బీట్ కవిత్వ ఉద్యమంలోను, ఆ తర్వాత 1960ల హిప్పీ ఉద్యమంలోను కీలకపాత్ర పోషించాడు. తత్వశాస్త్రం, ముఖ్యంగా అస్తిత్వవాదం చేత ప్రభావితుడు. కవిత్వ అభివ్యక్తిలో మార్మికవాది.మానవతావాదం, ఘాటైన పదజాలం, ఇతివృత్తపరంగా అధిక్షేపం... ఈ కోణాల్లోంచి చూసినప్పుడు అలెన్ గిన్స్‌బర్గ్ కవిత్వానికీ, తెలుగులో దిగంబరకవుల కవిత్వానికి కొంత సామ్యం కనినిపిస్తుంది. గిన్స్‌బర్గ్ 1962లో ఇండియాలో పర్యటించి 'ఇండియన్ జర్నల్' అనే గ్రంథాన్ని వెలువరించడమే గాక, ఆ పర్యటనలో పశ్చిమ బెంగాల్ వెళ్ళి హంగ్రీ జనరేషన్ కవులైన మలయ్ రాయ్ చౌదరి, సమీర్ రాయ్ చౌదరి, ఉత్పల్ కుమార్ బసులకు ప్రేరణ అందించాడు.

తెలుగులో దిగంబరకవులుగా దూసుకొచ్చిన ఆరుగురు నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండరాజు, మహాస్వప్న, భైరవయ్యలు 1965లో మొదటి కవిత్వ సంపుటిని, 1966లో రెండవ, 1968లో మూడవ కవిత్వ సంపుటాలను వెలువరించారు. ఈ మూడు సంపుటాల్లోని కవిత్వం వెనుకా గిన్స్‌బర్గ్ స్ఫూర్తి కనిపిస్తుంది.

మొదటి సంపుటిలో దిగంబర కవితోద్యమ ఉద్దేశ్యాన్ని ఆ కవులు ఇలా చెబుతారు: "ఈ దేశంలో, ఈ గోళంలో ఊపిరిపీల్చే ప్రతిమనిషి ఉనికి కోసం తపనపడి అతడి భావిని చూసి వెక్కి వెక్కి ఏడ్చి, పిచ్చి ఎత్తి ప్రవచించిన కవిత. మేం 'దిగంబరులం'. మంచి కోసం, మనిషి లోని నిప్పు లాంటి నిజమైన మనిషి కోసం, కపటం లేని చిరునవ్వులు చిందే సమాజం కోసం, అహోరాత్రులు ఆరని అగ్నిలో నడిచిన ఆత్మల లోంచి పలుకుతున్న గొంతుకలం."

బీట్ కవులు, దిగంబరకవులు ఒకే తాత్వికచింతనతో కవిత్వసృజన చేసినప్పటికీ దిగంబర కవులు బీట్ కవులచే ప్రభావితులై కవిత్వం రాశారా లేదా అనేది చర్చనీయాంశం. బీట్ జనరేషన్ తర్వాతి కాలంలోనే దిగంబరకవిత్యోద్యమం వచ్చినందున ఎంతో కొంత ప్రభావం ఉండివుంటుందని భావించవచ్చు.ఇతర బీట్ కవుల కంటే గిన్స్‌బర్గ్ కవిత్వం తీవ్రమైన తో ఉండి పాఠకుల్ని, విమర్శకుల్ని షాక్‌కు గురి చేసింది. అమెరికన్ జీవితం లోని అవినీతిని, క్రూర విషాదకర అమానవీయ సంఘటనల్ని తన కవిత్వం ద్వారా వ్యక్తపరిచి బీట్ కవుల కొత్త డీన్ (గురువు) అని ప్రశంశలందుకున్నాడు గిన్స్‌బర్గ్. తన కాలపు ఆధునికులు దేవుడి మీదనే కాదు, తమ మీద తాము కూడా నమ్మకం కోల్పోయి ఎలాంటి ఆధ్యాత్మిక విలువల్లేని యంత్రాల్లా జీవిస్తున్నారని వాపోతూ 'హౌల్' (పొలికేక/ ఊళ) అనే ఒక దీర్ఘకవితను సృజించాడు. ఆ కవిత ఇలా మొదలవుతుంది:"నేను చూశాను-పిచ్చితో నాశనమై, ఆకలితో, ఉన్మాదంతో నగ్నంగా తెల్లవారుజామున నీగ్రో వీధుల్లో తిరిగే నా తరం మేధావుల్ని...రాత్రియంత్రాల నక్షత్రపు వెలుగులో పురాతన స్వర్గపు తలంపులతో దేవదూతల ముఖాలతో తిరిగే అతిస్వేచ్ఛావాదుల్ని పేదరికంతో, చిరిగిపోయిన బట్టలతో జీవంలేని కళ్ళతో...ఎత్తయిన చల్లటి నీటిగదుల్లో అతీంద్రియచీకట్లో ధూమపానం చేస్తున్నవారిని...వెర్రితో కపాలాలకిటికీలపై అశ్లీలకవితల్ని ప్రచురించినందుకు అకాడెమీల నుండి బహిష్కరింపపడ్డవారిని...అపరిశుభ్రమైన గదుల్లో అర్ధనగ్నంగా డబ్బును చెత్తబుట్టల్లో తగులబెట్టి, గోడల్లోంచి బీభత్సాన్ని వింటున్నవాళ్ళని..." 1956లో 'హౌల్' మహాకావ్య ప్రచురణతో గిన్స్‌బర్గ్ అమెరికాను దిగ్భ్రమకు గురిచేశాడు. అమెరికా సమాజం తన యువతరాన్ని ఎలా నాశనం చేసిందో భావగర్భితంగా వ్యక్తం చేసే ఈ కవితను అమెరికా ప్రభుత్వం నిషేధించింది. 'హౌల్' కవిత అమెరికాలో వ్యవస్థీకృత యాంత్రిక నాగరికతకు వ్యతిరేకంగా రాసిన మొట్టమొదటి నిరసన కవిత.

గిన్స్‌బర్గ్ లాగే దిగంబర కవి నగ్నముని కూడా సమాజంలో రోజురోజుకు దిగజారిపోతున్న విలువలను, ఆధునికమానవుని దుస్థితిని చూసి భరించలేని బాధతో 'జైల్లో సముద్రం' అనే అధివాస్తవిక కవిత రాశాడు. అందులో:- "మనిషిని మనిషిగా/ ఈ కృత్రిమ దుస్తుల్ని విప్పేసి/ నగ్నంగా నిశ్చలంగా సజీవంగా సాక్షాత్తు మానవుడిగా మట్టిలో పుట్టి మట్టిలో ఎదిగే/ మానవతా నక్షత్రం..." అని అంటాడు. నగ్నముని భాషలోను, కవిత్వతీవ్రతలోను, సామాజిక సంఘటనలకు ప్రతిస్పందించే గుణంలోను గిన్స్‌బర్గ్‌ను పోలి ఉంటాడు.

ఈ ఇరువురి కవిత్వంలో ప్రవాహగుణం ప్రస్ఫుటం. గిన్స్‌బర్గ్ లాగే నగ్నముని కూడా కవిత్వంలో అత్యంత జుగుప్సాకరమైన భాషను వాడి తీవ్ర విమర్శలకు గురయ్యాడు. 'కొజ్జాల కామకేళి చూస్తున్నాను' అనే కవితలో: "అశ్లీలం పలుకుతోంది దిగంబరాక్షరం అంటున్నావు సిగ్గులేకుండా/ నీ మెదడు పురుగు తినేసింది/ నీ చర్మం కుళ్లిపోయింది/ నీ అవయవం పుచ్చిపోయింది..." అంటాడు.

# ప్రణయ్ హత్య కేసు నిందితులు వీళ్లే..

మొదటిపేజీ తరువాయి

అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడన్న కారణంగానే ప్రణయ్ ను హత్య చేసినట్లు నిర్ధారించింది కోర్టు. అమృత తండ్రి మారుతీరావు సుపారీ ఇచ్చి.. ప్రణయ్ ను హత్య చేయించినట్లు కోర్టు స్పష్టం చేసింది.

ఈ కేసులో ఏ2గా ఉన్న సుభాష్ శర్మకు ఉరి శిక్ష .. మిగతా నిందితులు ఏ1 మారుతీ రావు ఆత్మహత్య చేసుకోగా ఏ3 అస్గర్ ,ఏ4 భారీ, ఏ5 కరీం, ఏ6 శ్రావణ్, ఏ 7 శివ ,ఏ8 నిజాం జీవిత ఖైదీ నిందితులకు జీవిత ఖైదు విధించింది నల్గొండ కోర్టు.

తన కుమార్తె అమృత కులాంతర వివాహం చేసుకుకుందన్న కోపంతో అమృత తండ్రి మారుతీరావు సుపారీ గ్యాంగ్‌తో 2018 సెప్టెంబరు 14న ప్రణయ్‌ని హత్యచేయించాడు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసు శాఖ అన్ని కోణాల్లో విచారణ పూర్తిచేసి.. 1600 పేజీల్లో చార్జ్?షీట్‌ను రూపొందించింది. అప్పటి ఎస్పీ ఏవీ రంగనాథ్ పర్యవేక్షణలో విచారణ పూర్తిచేసి హత్య కేసులో ఎనిమిది మంది నిందితుల పాత్ర ఉందని నిర్ధారించారు. 2019 జూన్12న చార్జ్?షీట్ దాఖలు చేశారు. దానిపై ఎస్సీ, ఎస్టీ జిల్లా సెషన్ కోర్టు విచారణ మొదలుపెట్టింది. సుమారు ఐదు సంవత్సరాల 9 నెలల కాలం పాటు విచారణ కొనసాగగా.. పోలీస్ శాఖ సమర్పించిన చార్జ్?షీట్, పోస్టుమార్టం రిపోర్టు, సైంటిఫిక్ ఎవిడెన్స్‌లతోపాటు సాక్షులను న్యాయస్థానం విచారించి మార్చి 10న తుది తీర్పునిచ్చింది.

ప్రణయ్ హత్యకేసులో ఏ1 తిరునగరు మారుతీరావు, ఏ2 బిహార్‌కు చెందిన సుభాష్ శర్మ, ఏ3 అజ్గర్‌అలీ, ఏ4 అబ్దుల్‌బారీ, ఏ5 ఎంఏ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్ కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం నిందితులుగా పోలీసులు కోర్టుకు సమర్పించిన చార్జ్?షీట్‌లో పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు మారుతీ రావు(ఏ-1) 2020 మార్చిలో ఆత్మహత్య చేసుకున్నాడు. సుభాష్ శర్మ (ఏ-2), అస్గర్ అలీ(ఏ-3) విచారణ ఖైదీలుగా ఉన్నారు. మిగిలిన ఐదుగురు నిందితులు బెయిల్‌పై విడుదలై కోర్టు విచారణకు హాజరవుతున్నారు. ఇవాళ ఈ కేసులో కోర్టు తుది తీర్పునిచ్చింది

# విమానం గగనతలంలో ఉండగా బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి

ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దాంతో ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్తున్న విమానాన్ని పైలట్లు టేకాఫ్ అయినచోటే దింపారు (%వీబవఎఝబ-చీవష ళశీతీ౧%). జాతీయ మీడియా కథనాల ప్రకారం..

బోయింగ్ 777 విమానం ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్తోంది. నాలుగు గంటల తర్వాత అజర్‌బైజన్ ప్రాంతంలో గగనతలంలో ఉండగా బెదిరింపులు వచ్చాయి. సిబ్బంది వెంటనే అప్రమత్తమై పైలట్లకు తెలపడంతో వారు ముంబయి వైపు విమానాన్ని మళ్లించారు. అక్కడ ల్యాండ్ అయిన వెంటనే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ రంగంలోకి దిగి, తనిఖీలు చేపట్టింది. అది నకిలీ కాల్ అని తెలుస్తోంది. విమానంలో సిబ్బందితో కలిపి 322 మంది ప్రయాణికులున్నారు. తనిఖీల అనంతరం మంగళవారం తెల్లవారుజామున తిరిగి న్యూయార్క్ బయల్దేరనున్నట్లు ఎయిరిండియా వెల్లడించింది.

గత డిసెంబర్‌లో అజర్ బైజన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన జె2-8243 విమానం ప్రమాదానికి గురికావడంతో 38 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బాకు నుంచి రష్యాలోని చెచెన్ ప్రాంతానికి చెందిన గ్రోజ్నీకి ప్రయాణిస్తుండగా కజకిస్థాన్ లోని అక్టౌలో అది కూలిపోయింది. రష్యా క్షిపణి తాకడం వల్ల విమానం కూలిందంటూ అప్పట్లో ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ఈ ఘటన ఆందోళన కలిగించింది.

ఇక ఇటీవల ఎయిరిండియా తరచూ వార్తల్లో నిలుస్తోంది. విమానాశ్రయంలో ఓ వృద్ధురాలికి వీల్‌ఛైర్ సదుపాయం కల్పించకపోవడంతో నడుచుకుంటూ వెళ్లిన ఆమె కిందపడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. తాము బుక్ చేసుకున్నప్పటికీ.. ఎయిరిండియా సిబ్బంది ఛైర్ ఇవ్వలేదని ఆమె బంధువులు ఆరోపించారు. ఇక షికాగో నుంచి దిల్లీకి బయల్దేరిన విమానంలో టాయిలెట్లు మూసుకుపోవడంతో.. 10 గంటల ప్రయాణం అనంతరం విమానం వెనక్కి మళ్లిన సంగతి తెలిసిందే.

# గతంలో ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి..

మొదటిపేజీ తరువాయి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద సోమవారం జరిగిన రిలే నిరాహార దీక్షలకు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ.. గత నోటిఫికేషన్లకు వర్గీకరణ వర్తింపజేస్తామని గతంలో ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టం (రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ 2000) రూపొందించారని తెలిపారు. ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4వ నిబంధనను పొందుపరిచారని చెప్పారు. ఆ చట్టాన్ని ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిశీలించాలని సూచించారు. గతంలో ఇచ్చిన నోటిషికేషన్‌లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని రేవంత్‌రెడ్డి చూపెడితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారని, వర్గీకరణ అమలు తీర్పును అమలు చేయడానికి కొర్రీలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. అప్పుడు కాంగ్రెస్, ఇప్పుడు కాంగ్రెస్సే అధికారంలో ఉందని గుర్తుచేశారు.

ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని మంద కృష్ణ మాదిగ విమర్శించారు. ఓ వైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెబుతూనే.. మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమేనని అన్నారు. గ్రూప్ 1, 2, 3, డబ్ల్యూహెచ్‌వో, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ తదితర అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు దీక్షలు కొనసాగుతున్నాయని తర్వాత శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు.తహశీల్దార్, కలెక్టర్ కార్యాలయాల ముట్టడిలు చేపడతామని ఆయన తెలిపారు.

# జాతీయ విద్యా విధానంపై ఆందోళన.. లోక్‌సభలో డీఎంకే VS భాజపా

నూతన విద్యా విధానం అంశాన్ని లేవనెత్తిన డీఎంకే లోక్‌సభలో నిరసన వ్యక్తంచేసింది. దీంతో సభలో గందరగోళ వాతావరణం నెలకొంది.

దిల్లీ: కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడు అధికార పార్టీ డీఎంకే వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశాన్ని లోక్‌సభలో డీఎంకే ఎంపీలు లేవనెత్తడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. ఎంపీల చర్యపై స్పందించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మండిపడ్డారు. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను వాయిదా వేసి.. తిరిగి ప్రారంభించారు.

కొత్త విద్యా విధానాన్ని తమిళనాడులో అమలుచేయడంపై డీఎంకే ఎంపీలు నిరసిస్తూ వెల్ వైపు వెళ్లడంతో కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ విద్యావిధానంపై చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. "విద్యార్థుల భవిష్యత్తుతో డీఎంకే చెలగాటమాడుతోంది. వారంతా నిజాయతీ లేనివారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇచ్చేందుకు డీఎంకే సిద్ధంగా లేదు. భాష పరమైన వివాదాలు సృష్టించడమే వారు పనిగా పెట్టుకున్నట్లున్నారు. రాజకీయాలు చేస్తున్నారు. వారి చర్యలు ప్రజాస్వామ్య



వ్యతిరేకం" అని ఆరోపించారు.

పంజాబ్ పోలీసులకు చిక్కిన ఇంటర్నేషనల్ డ్రగ్ లార్డ్

ఈక్రమంలోనే స్పీకర్ సభను వాయిదా వేసి తిరిగి ప్రారంభించారు. ప్రధాన్ వ్యాఖ్యలపై డీఎంకే నిరసన వ్యక్తంచేసింది. అనంతరం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఓటరు జాబితాలో అవకతవకలు జరిగాయన్న అంశాన్ని ఆయన లేవనెత్తారు. దీనిపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. "ఓటరు జాబితాపై దేశవ్యాప్తంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ జాబితాపై చర్చలు జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి" అని కాంగ్రెస్ అగ్రనేత పేర్కొన్నారు.

## తెలంగాణ గ్రూప్ -1 ఫలితాలు విడుదల.. ప్రొవిజినల్ మార్కుల కోసం క్లిక్ చేయండి

మొదటిపేజీ తరువాయి

గతేడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్ -1 సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఏడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్ష వాల్యుయేషన్ ప్రక్రియను పూర్తి చేసిన అధికారులు.. మార్కుల వివరాలను తాజాగా అభ్యర్థుల లాగిన్‌లలో అందుబాటులో ఉంచారు. ఈ మార్కులను మార్చి 16 సాయంత్రం 5గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు మెయిన్స్‌లో సాధించిన మార్కుల షీట్‌లను డౌన్‌లోడ్ చేసుకొని రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తయ్యే వరకు దాచి ఉంచాలని టీజీపీఎస్సీ సూచించింది.

మరోవైపు, అభ్యర్థులకు తమ మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించింది. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో మార్చి 10 నుంచి 24వ తేదీ సాయంత్రం 5గంటల వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి మార్కుల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికోసం కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులందరి మొత్తం మార్కులను కమిషన్ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. తుది జనరల్ ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసి.. దాని ఆధారంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పిలవనున్నారు. నోటిఫికేషన్‌లో సూచించినట్లుగా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఇతర డాక్యుమెంట్లు సిద్ధంగా ఉంచుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. మార్కుల షీట్‌లు డౌన్‌లోడ్/ రీకౌంటింగ్ దరఖాస్తుకు సంబంధించి ఏవైనా సాంకేతికపరమైన సమస్యలు ఎదురైతే.. అభ్యర్థులు 040-23542185/040-23542187 లేదా %helpdesk@tspsc.gov.in% ద్వారా సంప్రదించవచ్చని సూచించింది.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే పంటలు ఎండిపోతున్నాయి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

జనగామ టౌన్: కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రతి చుక్క ఒడిసిపట్టారని, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రతి చుక్కను విడిచిపెడుతున్నారని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి పరిపాలన దక్షత లేదన్నారు. "నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండిపోతున్నాయి. వరంగల్ జిల్లాలోనే లక్ష ఎకరాల్లో పంట ఎండిపోతోంది. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే పంటలు ఎండిపోతున్నాయి. సీఎం తన చేతకానితనానికి ప్రకృతి పేరు చెప్పి తప్పించుకోవాలని యత్నిస్తున్నారు" అని ఆరోపించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తోన్న విధానాలతోనే కరవు ఏర్పడిందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 33 రోజులు పంపులను ఆన్ చేయకపోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగునీటి కరవుతో లక్ష ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఏపీ ప్రభుత్వం తీసుకెళ్లడంతో దక్షిణ తెలంగాణలో కూడా కరవు ఏర్పడిందన్నారు. రేవంత్ రెడ్డి చెబుతున్నట్లు రాష్ట్రంలో 20- 20 క్రికెట్ పాలన కాకుండా.. 20 శాతం కమీషన్ల పాలన చేస్తున్నారుని ఆరోపించారు. సమావేశంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్.. హాజరైన సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు.

శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది.

## పన్నులు తగ్గించాలని కోరవద్దు: కేంద్రమంత్రి గడ్కరీ

దిల్లీ: జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం మార్చి 11 2025

# నూకపెల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించాలి

**ఆకుల రంజిత్, కరపపత్రం ప్రతినిధి**

**- జగిత్యాల్, సోమవారం 10 మార్చ్**

నూక పెల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు.

నిన్న జరిగిన ప్రజావాణిలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.సురక్ష సమితి నాయకుడు శ్రీ ఎసిఎస్ రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద, బడుగు బలహీన వర్గాల కోసం నూకపెల్లి వద్ద ఏర్పాటుచేసిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సుమారు



3500 ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించినప్పటికీ నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, డ్రైనేజీలు లేకపోవడంతో లబ్ధిదారులు నివాసం ఉండలేక నిరుపయోగంగా మారుతున్నాయని అన్నారు. కొంతమంది నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో నివాసం ఉంటున్నప్పటికీ విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.

నీటి వసతి లేకపోవడంతో డబ్బులు చెల్లించి ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించి నివాసయోగ్యంగా మార్చాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసామని అన్నారు. అదేవిధంగా గతం లో లబ్ధిదారులకు కేటాయించని మిగిలిన 800 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ACS రాజు, పుప్పాల సత్యనారాయణ, నరేందుల శ్రీనివాస్, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, గడసు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

# అధిక లాభాలనిచ్చేది మలబరి పంటనే...



- పట్టు సాగుతో ఆర్థికంగా ఎదుగుతున్న రైతులు
- జిల్లా పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ రషీద్

**కరపత్రం-హుజురాబాద్:**

మల్బరి పంట సాగు చేస్తున్న రైతులకు అధిక లాభాలను ఇస్తున్నదని, పట్టు పురుగుల పెంపకంతో రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ సహాయ సంచాలకులు మహమ్మద్ రషీద్ తెలిపారు సోమవారం హుజరాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో పట్టు సాగు చేస్తున్న కేంద్రాలను, నయా చాకీ రేరింగ్ సెంటర్ తిమ్మాపూర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే



అగ్రికల్చర్ బిసి వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు సందర్శించారు. పట్టు పురుగులు పెంపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. చిన్న దశ పురుగులను, మల్బరీ తోటలను, అడల్ట్ పురుగులను పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టు పరిశ్రమ శాఖ అధికారి రషీద్ మాట్లాడుతూ... ఈ పంట ఒక నెలలోనే చాకీ నుండి స్పిన్నింగ్ హార్వెస్టింగ్ వరకు అయిపోతుందన్నారు. విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా వివరించి చెప్పారు. పట్టుపురుగులకు కావలసిన మల్బరీ సాగు, పట్టుపురుగుల పెంపకం, రోగ నిరోధక మందుల



వాడకం, చాకీ దశ, చిన్న పిల్లల నుండి పట్టుపురుగులు స్పిన్నింగ్ మొదలై పట్టు గూడు కట్టుకునే దశ వరకు జరిగే పరిణామాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో శాస్త్రవేత్తలు విద్యార్థులు అడిగిన సందేహాలను సెరికల్చర్ అధికారి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి. నర్సింహా రెడ్డి, ఏంటమాలాజీ గీత, ఆగ్రోనామి శ్రీజ, ఐశ్వర్య, కావ్య, మొయిన్ - ప్లాంట్ బ్రీడింగ్, స్వప్న, ప్రవళిక విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కళ్యాణ మండపం మందుబాబులకు అడ్డుగా మారింది

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మార్చి 10**

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అపర భద్రాద్రిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి ఏటా జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ వేడుక మండపంలో మందుబాబులకు అడ్డగా మారింది అలాగే ప్రభుత్వ తహసిల్దార్ కార్యాలయం పక్కనే పట్టపగలు ఇటు కార్యాలయము అటు దేవాలయము అని చూడకుండా మందుబాబులు యదేచ్ఛగా మద్యం సేవించడం జరుగుతుంది ఆలయ ఈవో కు ఫోన్ ద్వారా సంప్రదించగా ఐదు




దేవాలయాలకు ఇన్చార్జిగా ఉన్నందున ఇలా జరగడం జరుగుతుందని మామూలుగా వంటలు చేసుకుంటారు తప్ప మద్యపానం సేవించడానికి ఎలాంటి అర్హత లేదని మా సిబ్బందికి చెపుతానని ఈవో సమాధానం ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా మందుబాబులు పవిత్ర స్థలంలో



మందు సేవించకుండా ఉండాలని భక్తులు ప్రజలు కోరుకుంటున్నారు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చుట్టూ పక్కల సీసీ కెమెరాలు బిగించి మందుబాబులను అరికట్టే పనిలో ఉండాలని ప్రజలనుకుంటున్నారు

# రామగుండం పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూ...

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్ గా అంబర్ కిషోర్ ఝూ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ పోలీస్ కమీషనరేట్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ




కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాము. నూతన టెక్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తాము. ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతాం. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల ప్రజల సహకారంతో ముందుకెళ్తాము. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ , చట్ట పరిది లో కామన్ మ్యాన్ కు న్యాయం జరిగేలా చూస్తామని , ఏవైన ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటులో వున్న డీసీపీలతో పాటు తనను కూడా నేరుగా కలువ వచ్చని వారికీ అండగా పనిచేస్తాం అన్నారు.

2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝూ 2011 లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎ.ఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్ డి గా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తోలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా మామిడి మండి నిర్వహిస్తే కఠిన చర్యలు.



**- మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి**

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

మామిడి వ్యాపారులు లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, సెక్రెటరీ ఎం ప్రశాంత్ స్పష్టం చేశారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన మామిడి వ్యాపారుల సమావేశంలో వారు హాజరై కోరుట్ల మ్యాంగో అసోసియేషన్ వ్యాపారులకు చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, సెక్రటరీ ప్రశాంత్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కోరుట్ల మ్యాంగో అసోసియేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ అంజిరెడ్డి కోరుట్ల మార్కెట్ సెక్రెటరీ ప్రశాంత్ లకు మ్యాంగో అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ఆదేశాలు, నిబంధనల మేరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు మామిడి వ్యాపారస్తులకు మార్కెట్ యార్డు ద్వారా ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైన అందజేయడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వ్యాపారులు తమ లైసెన్సులను గడువు లోపు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మామిడి కోరుట్ల మ్యాంగో అసోసియేషన్ సంఘం అధ్యక్షులు అజీమ్ ఉపాధ్యక్షులు వెంకట్రెడ్డి శ్రీనివాస్ కార్యదర్శి వాషింగ్ కోశాధికారి రెహమాన్ గౌరవ సలహాదారులు ఎడ్ల రమేష్, ఉరుమడ్ల శ్రీనివాస్, కళాల భూమ సాయిలు, ఇషాక్ ఉరుమడ్ల చరణ్, ఎడ్ల శంకర్, ఎడ్ల నవీన్, బషీర్ కాజా, తదితరులు ఉన్నారు.

# కమణీయం శివపార్వతుల కళ్యాణం



**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కళ్యాణ ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏలాల వెంకటరెడ్డి డబ్బా రాజేష్ స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణారెడ్డి పడాల లచ్చన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి దాసరి రాజేష్ బండి తిరుపతి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ విజేతలకు బహుమతులు

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**- జగిత్యాల్, సోమవారం 10 మార్చ్**

ముదిగంటి జితేందర్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన బీజేపీ సీనియర్ నాయకులు ...జగిత్యాల పట్టణంలోని చిల్లక్స్ బాక్స్ లో స్వర్గీయ ముదిగంటి జితేందర్ రెడ్డి స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన బీజేపీ సీనియర్ నాయకులు ACS రాజు. ఈ బహుమతుల ప్రదానంలో లింగంపెట శ్రీనివాస్, ఠాకూర్ కిషోర్ సింగ్, బండారి మల్లికార్జున్, ఎడమల వెంకట్ రెడ్డి, శేఖర్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చ్ 10**

పెద్దపల్లి - మంథని ప్రధాన రహదారిలో కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద లారీ - బైక్ ఢీ కొనడంతో బైక్ పై ప్రయానిస్తున్న రామగిరి మండలం కల్వచేర్ల గ్రామానికి చెందిన మహిళ దొంతుల వాణి అక్కడిక్కడే మృతి చెందారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కమాన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# ఎమ్మెల్యే కవ్వంపల్లి పై రసమయి తప్పుడు ఆరోపణలు..

- బురదజల్లడం మానకుంటే భరతం పడతాం..
- గోసి గొంగడితో వచ్చిన రసమయికి కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి...
- మోసకారి రసమయి - రాజకీయ అజ్ఞాని...
- నిరూపించమని కాంగ్రెస్ నేతల సవాల్
- టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్....

**కరపత్రం శంకరపట్నం మార్చి 10**
మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై తప్పుడు ఆరోపణలు, తప్పుడు ప్రచారం మానుకోవాలని, టీపీసీసీ సభ్యులు శంకరపట్నం మండలం మాజీ జెడ్పిటిసి కరుడుగట్టిన కాంగ్రెస్ వాది బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే రసమయికి హితవు పలికారు. సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస గౌడ్ మాట్లాడారు.మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ డబ్బుల కోసమే సహకార సంఘాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించారు. రసమయి అసత్య ఆరోపణలను తూర్పారబడ్డారు.సింగిల్ విండో చైర్మన్లను డబ్బు డిమాండ్ చేసినట్టుగా నిరూపించాలని, రసమయికి సవాలు విసిరారు. పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన రాజకీయ అజ్ఞానిలాగా తప్పుడు ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదని ఇప్పటికైనా నిజాలు నిర్భయంగా మాట్లాడి అవినీతి చేస్తే ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందని, ప్రతిపక్ష హోదాలో ఉండి అబద్ధపు ప్రచారాలు చేయడం సరికాదని హితవు పలికారు.



నోరు జారితే నాలుక చీరేస్తాం : తాళ్లపల్లి
రసమయి బాలకిషన్ నోటికొచ్చినట్టు మాట్లాడటం ఇకనైనా మానుకోనుకోవాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై అవాకులు చెవాకులు పేలితే నాలుక చీరేస్తామని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్ హెచ్చరించారు. అమాసకో, పున్నానికో వచ్చి పోయే రసమయి వచ్చినప్పుడల్లా ప్రెస్ మీట్లు పెట్టి ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని విమర్శించారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న కవ్వంపల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఇక సహించబోమని, తగిన శాస్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 25 లక్షలకు సింగిల్ విండో చైర్మన్, 5 లక్షలకు వైస్ చైర్మన్ పదవులు ఇప్పించిన రసమయి నీతులు వల్లించడం అసహ్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.

**గోసి గొంగడితో వచ్చిన బాలకిషన్ కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయ్ : కోటి..**

గోసి గొంగడితో వచ్చిన రసమయి బాలకిషన్ కోట్లు విలువ చేసే ఆస్తిపాస్తులు ఎలా సంపాదించాడో చెప్పాలని జిల్లా సహకార కేంద్రబ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికీ అక్రమ సంపాదనే తప్ప నీతివంతంగా సంపాధించలేదని ఆయన స్పష్టం చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడే రసమయి అవినీతి గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా, దొంగే దొంగ దొంగ అంటూ అరచినట్టుగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.రసమయి అకృత్యాలను, ఆయన వికృత చేష్టలను దగ్గరగా తాను చూశానని, యాటలకు, కోళ్లకు కక్కుర్తిపడే వ్యక్తి అని ఆయన విమర్శించారు. మానకొండూర్ నియోజవర్గంలో 12 సహకార సంఘాలు ఉన్నాయని, వీటిలో 7 సంఘాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో ఆ సంఘాల చైర్మన్ల స్థానంలో తాజాగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని కోటి వివరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా డబ్బుల కోసం సదరు సంఘాల చైర్మన్లను ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నట్టుగా రసమయి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాల పాటు రైతుల పాలిట నిర్దయగా వ్యవహరించిన బాలకిషన్ ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం, పంటలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. వర్షాకాలంలో కంటే ఈసారి ఎక్కువ యూరియాను రైతులకు అందించామని, వాస్తవాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యేను బదనాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.

**మోసకారి రసమయి : గంకిడి..**

పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గా చేస్తానంటూ తన వద్ద 20 లక్షలు తీసుకొని మోసం చేశారని తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి ఆరోపించారు. 40 లక్షలు డిమాండ్ చేయగా, తాను 20 లక్షలు మాత్రమే ఇవ్వగలుగుతానని, అది కూడా భూమి అమ్మి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పానని, డబ్బులు తీసుకున్న రసమయి తనకు కాకుండా 30 లక్షలు ఇచ్చిన వ్యక్తికి సింగిల్ విండో చైర్మన్ పదవి ఇప్పించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. వంచనలకు పాల్పడే రసమయి నీతులు వల్లించడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.

**రాజకీయ అజ్ఞాని : బత్తిని..**

ఎమ్మెల్యేగా పదేళ్లపాటు కొనసాగిన రసమయి బాలకిషన్ విలువలకు పాతరేశారని, ఆయనో రాజకీయ అజ్ఞాని అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయన ఏనాడూ హుందాగా వ్యవహరించలేదని, తనకు ఉన్న అవలక్షణాలన్నీ ఇతరుల్లో ఉన్నాయనుకొనే భ్రమలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పై తప్పుడు ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సహకార సంఘాల్లో గోల్ మాల్ కు పాల్పడిన చైర్మన్లను తప్పిస్తే తప్పేంటని ఆయన సూటిగా ప్రశ్నించారు.

**రసమయికి డబ్బుపైనే యావ ఎక్కువ :**

ఊట్కూరి రసమయికి ప్రజాసేవ కన్నా డబ్బు సంపాదనపైననే యావ ఎక్కువ అని సెస్ మాజీ డైరెక్టర్, ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి విమర్శించారు. డబ్బు కోసం ఏమైనా చేయగలుగుతాయని, ఈ విషయంలో తన,మన అనే తేడాలు, మినహాయింపులు ఉండవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎవరెవరి వద్ద డబ్బులు తీసుకొని పదవులు ఇప్పించారో అందరికీ తెలుసుని, రసమయి చెప్పే మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఆయన పేర్కొన్నారు.
ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి గన్నేరువరం,బి.రాఘవరెడ్డి ఇల్లంతకుంట, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కనకం అశోక్, గోపు శ్రీనివాస్ రెడ్డి, మామిడి అనిల్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారు రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, చెన్నబోయిన రవి, కుంటి మల్లేశం, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మాడ తిరుపతి రెడ్డి ఒగ్గు దామోదర్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, ,బొడ్డు సునిల్, మాతంగి అనిల్,పోలు రాము , సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ JSVS పాఠశాల విద్యార్థుల అద్భుత విజయం! ప్లాంక్ లో ప్రపంచ రికార్డు!

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**
జవహర్ నగర్ లోని JSVS పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి, “హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్” లో స్థానం సంపాదించారు. రణవీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ గారి శిక్షణలో నైనా శాంతి, బి.విద్య, శ్రావ్య, సింధు, జస్వంత్ సాయి అనే విద్యార్థులు ఒక నిమిషం పాటు ప్లాంక్ చేసి ఈ ఘనత సాధించారు.
ప్రిన్సిపాల్ వరుణ్ కుమార్ గారి చేతుల మీదుగా విద్యార్థులు సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు విద్యార్థులను, మాస్టర్ రమేష్ గారిని ప్రత్యేకంగా అభినందించారు.ప్రిన్సిపాల్ వరుణ్ కుమార్ గారి మాటల్లో: “మా విద్యార్థులు ఈ అద్భుతమైన విజయం సాధించడం మా పాఠశాలకు



గర్వకారణం. విద్యార్థుల అంకితభావం, మాస్టర్ రమేష్ గారి నిరంతర శిక్షణ వల్లే ఇది సాధ్యమైంది. మా పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా మా విద్యార్థులు ఇలాంటి విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను.” రణవీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ గారి మాటల్లో: “విద్యార్థుల పట్టుదల, శ్రద్ధ నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వారు నా శిక్షణను శ్రద్ధగా అనుసరించి ఈ ఘనత సాధించారు. వారి భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు. ఇలాంటి విజయాలు సాధించడం ద్వారా విద్యార్థులు తమలోని దాగి ఉన్న సామర్థ్యాన్ని గుర్తించగలరు. వారికి సరైన శిక్షణ ఇస్తే వారు ఏదైనా సాధించగలరు.” విద్యార్థులు సాధించిన ఈ ఘనత పాఠశాలకే కాకుండా జవహర్ నగర్ ప్రాంతానికే గర్వకారణం. విద్యార్థులను, మాస్టర్ రమేష్ గారిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

## బావిలో ప్రమాదవశాత్తు కాలు జారి వ్యక్తి మృతి



**కరపత్రం రామగిరి ప్రతినిధి, మార్చ్ 10.**
రామగిరి మండలం లో బేగంపేట గ్రామ సబ్ స్టేషన్ సమీపంలోని కట్ట రాజీరుకు చెందిన వ్యవసాయ భావిలో బేగంపేట గ్రామానికి చెందిన బోనగిరి నరయ్య ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. పొలానికి నీళ్లు పట్టి వస్తానని చెప్పి సాయంత్రం అయినా ఇంటికి రాకపోయేసరికి భార్య,కొడుకు వెళ్లి చూడగా బావిలో అతని మృతదేహం తెలియాడుతూ కనిపించాడు.భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేద విద్యార్థులకు 4,40,000 రూపాయల స్కాలర్షిపుల పంపిణీ..

### - యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, మార్చి 10.**
చదువు ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందని, వీణవంక గ్రామంలో నిరుపేద విద్యార్థులకు చదువు ఆర్థిక భారం కావద్దని,వీణవంక గ్రామంలో 100శాతం అక్షరాస్యత సాధించాలని, విద్య ద్వారా పొందిన విజ్ఞానం ప్రపంచ స్థాయికి వెళ్తాదని నమ్మిన వ్యక్తి మన పాడి ఉదయ నందన్ రెడ్డి అలాంటి వ్యక్తి తను పుట్టిన వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబంలో తల్లి లేదా తండ్రి చనిపోయి ఆర్థిక భారంతో బాధపడుతున్న కుటుంబంలోని నిరుపేద విద్యార్థుల కుటుంబాలకి మంచి నాణ్యమైన విద్యా అందించాలని మంచి ఉద్దేశంతో 220 అనాథ మరియు నిరుపేద విద్యార్థులకు పాడి ఉదయ నందన్ రెడ్డి నెలకి 1000 రూపాయల చొప్పున



ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్షిప్లలను తన సిబ్బంది ద్వారా మొత్తం 220 మంది విద్యార్థులకు 2000 చొప్పున, మొత్తం 4,40,000 రూపాయల స్కాలర్షిప్ లను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ఉన్నత భవిష్యత్తు



కోసం మంచి నాణ్యమైన విద్యను వారి ట్యూషన్ ఫీజు, బుక్స్, పెన్సు ఇతర స్టడీ మెటీరియల్ కోసం,ఈ స్కాలర్షిప్లను విద్యార్థులు వారి యొక్క చదువులు కోసం వినియోగించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ విభాగం వీణవంక మండల్ బ్రైట్ లైఫ్ కో-ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన




### - రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు

**కరపత్రం రామగిరి ప్రతినిధి మార్చ్ 10**
సోమవారం రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన పోరెడ్డి రజిత - రమణరెడ్డి దంపతుల ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశంలో పాల్గొని,శుభాకాంక్షలు తెలియజేసిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్టే తిరుపతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు తదితరులు పాల్గొన్నారు.